జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం | 17 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 3



## అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి
### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక జిల్లా ఉన్నతాధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం మున్నేటికి ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పొంచి ఉంది. ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 14.75 అడుగుల మేర ప్రవహిస్తోంది.అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలి.పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ముందుగా ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి.పునరావాస కేంద్రాల వద్ద అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి.మున్నేరు పరివాహక ప్రాంతంలో ఉన్న 12 డివిజన్ల లో ప్రజలకు అవసరమైన అత్యవసర తక్షణ సహాయం అందించాలి.జిల్లా కలెక్టర్ని ఉన్నతాధికారుల ను ఆదేశించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

## మున్నేరు వరద నేపథ్యంలో
# అప్రమత్తంగా ఉండాలి



- ఎగువ నుండి వచ్చే వరదను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలి
- ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాల ఏర్పాటు
- అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ లో 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్
- ఖమ్మం నగరం, పెద్దతండా మున్నేరు పరివాహక ప్రాంతాలను పర్యటించి ఎగువ నుంచి ప్రవహించే వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

2 లో..



కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



## ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలి
### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక మున్నేరులో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కాల్వవోడ్డు మున్నేరు ప్రాంతాలలో పర్యటిచారు. పోలీస్,రెవిన్యూ, మున్సిపల్,తదితర శాఖల అధికారులు సమన్వయంతో ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అదేశించారు. అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు.ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉన్న దృశ్య పరిసర ప్రాంతాలలో ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా చెరువులు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో రోడ్లు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలెవరు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దని అన్నారు. ముఖ్యంగా చేపాల వేటాకు వెళ్లవద్దని,పశువుల కాపర్లు చెరువులు,వాగులు దాటవద్దని పెర్కొన్నారు. యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు,స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, కలెక్టర్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం ఆందిచాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు
# పరిశీలించిన ఎమ్మెల్యే...

### మట్టా రాగమయి



**సత్తుపల్లి ఆగస్టు16(ప్రజా జ్యోతి ):** నియోజకవర్గ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం, అవి అమల్లో ఉన్నాయో లేదో పరిశీలించటం గొప్పతనం అని, లబ్ధిదారుల ఇండ్లకు నేరుగా వెళ్లి నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను స్వయంగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ శనివారం పరిశీలించారు. మండల పరిధిలోని రుద్రాక్ష పల్లి గ్రామంలో

మిగతా 2 లో...

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**సత్తుపల్లి, ఆగష్టు16, (ప్రజాజ్యోతి):** శ్రీకృష్ణుడు పుట్టినరోజు కృష్ణాష్టమి పండుగను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా గ్రామాలు, పట్టణాలు లోని వాడల్లో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రులు చిన్నారులకు కృష్ణుడు,గోపిక వేషధారణలతో అలంకరించి కృష్ణాష్టమి పర్వదినాన్ని అత్యంత శోభాయ మానంగా నిర్వహించారు. దేవాలయాలను పువ్వులతో అలంకరించి,ప్రత్యేక పూజలు చేశారు.నాయనమ్మలు, అమ్మమ్మలు,తాతయ్యులు మనుమలు, మనుమరాళ్లకు కృష్ణుడు, గోపిక అలంకరణలో చూసి వారితో ఫోటోలు దిగి ఆనందోత్సవాల్లో మునిగి తేలారు.



# మున్నేరు వరద నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేప థ్యంలో అన్ని శాఖల అధికారులు,సిబ్బంది మ రింత అప్ర మ త్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. మున్నేర నది పరివాహక ప్రాంతాల ముందస్తు జాగ్రత్తల కోసం శనివారం ఖమ్మం నగరంలోని కాల్వొ ఒడ్డు,మున్నేరు ఘాట్, గణేష్ నిమర్జన ఘాట్, మంచికంటినగర్,బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్,కేబీఆర్ నగర్,గ్రీన్ కాకతీయనగర్ తదితర ప్రాంతాలలో మున్సిపల్ కమీషన్ అభిషేక్ ఆగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ పర్యటించారు.మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటి క్రమమట్టం లెవల్ లను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మున్నేరు పరిసర ప్రాంతాలు బొక్కలగడ్డ, మంచికంటి నగర్ ఇంటింటికి తిరుగుతూ స్థానిక ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ ఎగువ జిల్లాల నుండి మున్నేరు వరద పెరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని, అధికారులకు సహకరించాలని, వరద ఎప్పటికప్పుడు గమనించుకోవాలని సూచించారు.మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు,అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు సంబంధిత విభాగాలు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 15అడుగుల మేర ప్రవహిస్తోందని మరో రెండు అడుగులు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని తెలిపారు.అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు,రెవెన్యూ,పంచాయతీ,మున్సిపల్ పోలీస్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు.రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్ వేల పై నుంచి రాక పోకలు పూర్తిగా నిషేధించాలని.పోలీసులు,రెవెన్యూ అధికారులు వాటి స మీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి ప ర్య వేక్ష ణ చేయాల న్నారు. వరద పెరిగే అవకాశం ఉన్నందున మున్నేరు నది, బ్రిడ్జిల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని సూచించారు. వరద ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని,దీనికి సంబంధించి తహసీల్దార్లు,ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎట్టి పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి,ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్,ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు,రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్,మున్సిపల్,పోలీస్,ఇరిగేషన్ వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచిలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

- **90మందికి రూ 30,29000లక్షల చెక్కులను పంపిణి చేసిన భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.**





**పాలేరు ఆర్సీ ఆగస్టు16 ప్రజా జ్యోతి:**కూసుమంచి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి పంపిణి చేశారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు మేరకు మంజూరైన 90 చెక్కులకు గాను 30లక్షల 29000 రూపాయల చెక్కులను కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయం పంపిణి చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్ మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మాదాసు ఉపేందర్ రావు, నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, మంకెన వాసు, పోటు లెలిన్, పరుశురాం, పెండ్ర అంజయ్య, భీష్మాచారి, ముదిరెడ్డి కేశవరెడ్డి, ఎడవల్లి రామిరెడ్డి, జీవన్ రెడ్డి, ఇంటూరి పుల్లయ్య, సెట్ రామ్ నాయక్, బొంగా నాయక్, కొండ మైపాల్, బెల్లంకొండ కిరణ్, చిలకబత్తిని రామారావు, అర్వ పల్లి మల్లికార్జునరావు ,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన కల్లూరు క్రీడాకారులు




**కల్లూరు ఆగస్టు 16 ప్రజా జ్యోతి:** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల కల్లూరు విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొనటానికి ఎంపిక కావడం జరిగింది. జిల్లా స్థాయి పోటీలు స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం ఖమ్మం నందు 15.08.25.నిర్వహించి రాష్ట్ర జట్టును ప్రకటించడం జరిగినది. రాష్ట్ర జట్టులో 8 మందికి స్థానం కల్పించినారు అందులో ముగ్గురు కల్లూరు కు చెందిన పి .అనూష .బి నాగేశ్వరి. ఎస్ ఉమాలత. బాలికల విభాగము నందు. బాలుర విభాగము నందు కోటా రామ్ ముత్యాలు ఎంపిక కావడం జరిగినది. వేరు ఈనెల 18 19 తారీకుల్లో హైదరాబాద్ ఇబ్రహీంపట్నం నందు జరుగు జాతీయ స్థాయి ఎంపికలు పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కల్లూరు మండల విద్యాశాఖ అధికారిని పత్తిపాటి నివేదిత. వ్యాయామ దర్శికుడు బోడా భీమా .వ్యాయామ ఉపాధ్యాయుడు పసుపులేటి వీరరాఘవయ్య. పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తోటి విద్యార్థిని విద్యార్థులు అభినందించి ఆశీర్వదించటం జరిగినది.

## మానవసేవే మాధవ సేవగా కార్యక్రమాలు చేపట్టాలి

- **ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ.**







**తల్లాడ(వైరా), ఆగస్టు 16 ( ప్రజా జ్యోతి ):** కష్టాలను ఎదిరిస్తేనే సంతోషాన్ని పొందుతామని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పేర్కొన్నారు. మన కర్తవ్యం ఏదో అది నిర్వహించి లాభనష్టాలు ఆలోచించకుండా చేసే ప్రతి పని లక్ష్యంతో చేస్తే మనల్ని ముందుకు తీసుకెళుతుందని కృష్ణ తత్వం బోధించిందని అన్నారు. వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి పర్వదినం పురస్కరించుకొని వైరాలోని శ్రీ వరసిద్ధి వినాయక మందిరంలో ఉన్న గోవులకు జిల్లా కమిటీ సభ్యురాలు వైరా లయన్స్ క్లబ్ మహిళ కోఆర్డినేటర్ శ్రీమతి మాదినేని సునీత ప్రసాద్ నెలరోజులు సరిపడే దాన తౌడును మందిరంలో ఫాస్టిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ పుట్టుక ఒక యుద్ధం అని పరమాత్మ తత్వంతో పోరాడితే జన్మకు ఒక లక్ష్యం అవుతుందని ఆ లక్ష్యం చేరడమే మనం అనుసరించే మార్గమని అన్నారు. నిత్యం పరమాత్మ అనుగ్రహం ఉంటే సుఖ సంతోషాలతో ఉంటారని అన్నారు కృష్ణ పరమాత్మ గీతతో కోట్ల మందికి దారి చూపించిన గురువు శ్రీకృష్ణుడని వేణుగానంతో గోవులను గోపికలను కట్టిపడేసిన గొప్ప మెజీషియన్ శ్రీకృష్ణుని అన్నారు కలియుగం ఎలా ఉంటుందో ముందే ఊహించి చెప్పిన మహానుభావుడు శ్రీకృష్ణుడని ఈ సందర్భంగా తెలిపారు. వినాయక మందిరంలో పూజలు గో పూజలు చేసిన అనంతరం కృష్ణాష్టమి సేవా కార్యక్రమం నిర్వహించిన మాదినేని సునీత ప్రసాదు డాక్టర్ కాపా మురళీకృష్ణ లను మందిర నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమ అనంతరం 13వ వార్డులో వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న తుమ్మ ఏకాంబరం కు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు మరియు లయన్స్ క్లబ్ సహకారంతో రూ 20 వేల రూపాయలను డాక్టర్ కాప మురళీకృష్ణ చేతుల మీదుగా శనివారం అందించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఉపాధ్యక్షులు రంగా సత్యనారాయణ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు పరిశీలించిన ఎమ్మెల్యే... రాగమయి.



(మొదటి పేజీ తరువాయి...)

నిర్మాణంలో ఉన్న, ఇంటి పనులను స్వయంగా పరిశీలించి బిల్లులు పడుతున్నాయా, లేదా ఎవరైనా లంచం అడుగుతున్నారా, వంటివి ఎంక్వయిరీ చేసి లబ్ధిదారులతోటి మాట మంతి నడిపారు. గ్రామంలోని మన్మధరావు, గిరి అనే వ్యక్తుల కు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంపై,వారు అత్యంత నిరుపేదలు కావడంతో నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరికీ సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు వారి ఆధ్వర్యంలో రాష్ట్రపరిపాలన సంక్షేమలను అందిస్తూ,ప్రజాపాలన సాగుతుందని ఆనందం వ్యక్తం చేశారు. గత 10సంవత్సరాల నుంచి ఇండ్లు మంజూరు గాక,నిరుపేదలు ఎంతో ఇబ్బంది పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వంను, ఇష్ట పూర్తిగా ఎక్కువ మెజారిటీ ఇచ్చి గెలిపించుకున్నందుకు నిరుపేదలను అభివృద్ధి చేయటం ప్రధాన కర్తవ్యం అని అన్నారు. రెండవ, మూడవ విడతలలో మిగిలిన అందరికీ ఇందిరమ్మ ఇల్లు లభిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు గ్రామాల్లో పండుగ వాతావరణాన్ని చూపిస్తుందని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ పాలన పేద ప్రజలకు అందని ద్రాక్షాల ఉందని, వారి పథకాలు కొంతమందికే లబ్ధి చేకూరుతుందని, అదే కాంగ్రెస్ పాలన అయితే ఇంటింటికి అందించే ఉచిత విద్యుత్ భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు ఉన్నారు.

## ద్రోణవల్లి కుటుంబానికి తుమ్మల యుగంధర్ పరామర్శ.

**సత్తుపల్లి ఆగస్టు16(ప్రజా జ్యోతి ):** పట్టణంలోని సిద్ధారం రోడ్డు లో గల పాలవాడలో ద్రోణవల్లి రఘు వారి మాతృమూర్తి అన్నపూర్ణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు. మరణ వార్త తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వారి తనయుడు తుమ్మల యుగంధర్ వారి స్వగృహానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళి అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని,కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో మిస్ట్ కళాశాల అధినేత చలసాని సాంబశివరావు,టోపీ శ్రీను, హనుమంతరావు తదితరులు ఉన్నారు.

# వికలాంగులకు దుప్పట్లో పంపిణీ చేయడం అభినందనీయం..





- ♦ టీసీసీ అధ్యక్షులు బిషప్ సుదర్శనం

**తల్లాడ, ఆగస్టు 16 ప్రజా జ్యోతి :** తల్లాడలో క్రీస్తు సంఘం మందిరంలో కె. ఇశ్రాయేలు ఆధ్వర్యంలో 300 మంది వికలాంగులకు అన్నదానం, నూతన వస్త్రాలు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు టీసీసీ. వ్యవస్థాపకులు బిషప్ ఎండి సుదర్శన్ హాజరై మాట్లాడుతూ వికలాంగులకు 4000 నుండి 6000 వరకు. పెన్షన్ పెంచాలని, ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిసిసి బాధ్యులు నిరీక్షణ రావు, టీ సీ సీ రాష్ట్ర నాయకులు తల్లాడ సెక్రెటరీ దేవ సహాయం, జిల్లా నాయకులు.జి బాబు ఆనందరావు, ఇ. ఈ ప్రకాష్ రావు, రేగల శ్రీనివాస రావు, రిపోర్టర్. నరపోగు ప్రసాద్,క్రైస్తవులు, వికలాంగులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో మత్స్యకారులకు భారీ నష్టం

- భారీ వర్షాలతో అలుగు పడ్డ కలకోట పెద్దచెరువు
- ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్న మత్స్య సహకార సంఘ అధ్యక్షుడు బలుగురి అచ్చయ్య.






**బోనకల్,ఆగస్టు 16,(ప్రజా జ్యోతి):** మండలంలోని కలకోట గ్రామంలో 1982 సంవత్సరం డిసెంబర్ 19న ఎస్ 49 నంబర్ తో 66 మంది సభ్యులతో సుమారు 463 ఎకరాల్లో ఏర్పాటు చేసిన హరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నేడు 203 సభ్యులతో మండలంలోని పెద్ద సొసైటీగా,జిల్లాలో హరిజనులకు ఏర్పాటుచేసిన మొట్టమొదటి హరిజన సొసైటీ గా ఏర్పడినది.ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద చెరువు నిండి అలుగు పారటంతో చెరువులో పోసిన చేపలతో పాటు మత్స్యకారులు ఏర్పాటు చేసుకున్న వలలు,పడవలు ఇతరత్రా సామ్రాగ్రి వరదలు కొట్టుకుపోవడం జరిగినది.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు బలుగురి అచ్చయ్య మాట్లాడుతూ భారీ వర్షాలతో వరద ఉధృతి పెరిగడంతో అలుగు పడి సుమారు 80 లక్షలు నష్టం వాటిల్లిందని, తాము జీవనాధారిని కోల్పోయామని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అంగరంగ వైభవంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పాలేరు ఆర్సీ ఆగస్టు16 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండల పరిధిలోని నాయకన్ గూడెం శాంతినికేతన్ పాఠశాలలో 1999.,2000 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం బీవీ రెడ్డి ఫంక్షనల్ పాలేరు లో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు స్నేహభావంతో పలకరించుకుంటూ ఆటలు పాటలతో పాఠశాల ప్రాంగణం మారోమ్గే విధంగా వారు జరుపుకున్నారు. అందులో భాగంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థినీ విద్యార్థులు చక్కటి విందును ఏర్పాటు చేసి అందరూ కుటుంబ సమేతంగా ఆ విందును ఆరగించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాంపాటి యాదగిరి, చెరుకుపల్లి చంద్రయ్య, కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, వెంకన్న,సైదులు, శ్రీను విద్యార్థులు చిరంజీవి గటేశ్వర్లు, మల్సూరు, అనీల్, నరసింహ గౌడ్, రాఘవేంద్ర,జయ శ్రీ, అరవింద తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుని జీవితం పై క్విజ్ పోటీలు

- ప్రథమ విజేతగా టాలెంట్ స్కూల్.



**సత్తుపల్లి ఆగస్టు16(ప్రజా జ్యోతి ):** శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా సత్తుపల్లి మండల స్థాయిలో, శ్రీకృష్ణ జీవిత చరిత్ర పై నిర్వహించిన ప్రశ్నోత్తర పోటీలో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ ప్రథమ స్థానం సాధించినారు. ఈరోజు సత్తుపల్లి లోని జవహర్ నగర్ శ్రీకృష్ణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయిలో శ్రీకృష్ణ జీవిత చరిత్రపై నిర్వహించిన ప్రశ్నోత్తర పోటీలలో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ముప్పాల కావ్య, కొట్టే మౌనిష, చింత కింద హేమ సుహాసిని జట్టు ప్రథమ స్థానం సాధించి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, సత్తుపల్లి మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ , మరియు ఆలయ నిర్వహా కుల చేతుల మీదుగా ప్రథమ బహుమతిని అందుకొన్నారు.విజయం సాధించిన విద్యార్థులను టాలెంట్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం విజేతలను అభినందించారు.ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పులి అరుణ, స్కూల్ ఇన్చార్జ్ శంకర్ లు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తిని శుభ్రం చేసిన ఎన్జీవో శ్రీనివాస్

**తల్లాడ, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి న్యూస్):** ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన డా.,,శ్రీనివాస్ రెండు దశాబ్ద కాలాలుగా పేద ప్రజలకు సేవలు అందిస్తూ దారిన వెళుతున్న మతిస్థిమితం లేని బాటచారులకు, జుట్టు కత్తిరించి,స్నానం చేపించి, వస్త్రములు ధరింపజేసి పంపిస్తున్న సంగతి విధితమే. ఇదే క్రమంలో తల్లాడ నుండి కల్లూరు వెళుతున్న ఓయాచకుడు, పాయపూరు సమీపంలో ముచ్చారం వెళ్ళు దారిలో ఓ గుడి ముందు అపరిచితముగా ఉన్న సంఘటన చూసి చెలించి, వారి మిత్రుల సహాయంతో ఈ అపరిచితున్ని శుభ్రం చేసి పంపించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ అండ్ మీడియా జాతి అధ్యక్షుడు డా.,, రత్న తారక రాజన్న, మా రత్నమ్మ స్వచ్ఛంద సేవా సొసైటీ నిర్వాహకులు, డా.,,శ్రీనివాస్ ఉబ్బన బోయిన ఏడుకొండలూ, స్థానిక పెద్దలు రేషణ షాపు డీలర్ మాన్సింగ్ యువకులు తదితరులు పాల్గొనీ యన్ జీ ఓ సేవలు కొనియాడినారు.





## వరదల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

- వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి.



**తల్లాడ(వైరా), ఆగస్టు 16 ( ప్రజా జ్యోతి న్యూస్):** వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి శనివారం వైరా నియోజకవర్గ పరిధిలోని కొనిజర్ల మండలం లాలాపురం వద్ద పగిడేరు , నిమ్మ వాగుల వరద ప్రవాహాన్ని పరిశీలించారు .వరదల ప్రభావంతో పలు గ్రామాల్లో రాకపోకలు నిలిచిపోవడంతో గ్రామాల్లోని ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు అందుతున్నాయి ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విషయాన్ని చంద్రావతి పొన్ ద్వారా గ్రామాల్లోని ప్రజలతో మాట్లాడి తెలుసుకున్నారు .ప్రభుత్వం వరద ప్రవాహ ప్రాంతాల్లో వెంటనే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పునరావస కేంద్రాలను అందించాలని అన్నాఅన్నారు. వర్షాల ప్రభావం కొనసాగులను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికార యంత్రాంగం కూడా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి సౌకర్యాలు కల్పించి నష్టం జరగకుండా చూడాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో బ్రిడ్జిలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని అధికారులు గమనించి బ్రిడ్జిని ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో బిఆర్ఎస్ శ్రేణులు ప్రజలకు అండగా నిలవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పలువురు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాన్ని సందర్శించిన వైరా ఏసీపీ రహేమాన్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక వైరా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని వైరా ఏసీపీ రహేమాన్ సందర్శించి, బాధితులతో మాట్లాడారు. వరద ఉదృతికి వైరా చెరువు సమీపంలోని రాజీవనగర్ కాలనీలో వరద నీరు చేరడంతో వైరా ఏసీపీ సందర్శించి,రెవెన్యూ,మున్సిపల్ అధికారుల సహాయంతో ముంపు బాధిత కుటుంబాలను వైరా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి సురక్షితంగాతరలించారు.

## పాలేరు జలాశయం వద్ద సెల్ఫీలు దిగితే కఠిన చర్యలు తప్పవు

- కూసుమంచి మండల ఎస్ఐ నాగరాజు.



**పాలేరు ఆర్సి ఆగస్టు 16 ప్రజా జ్యోతి:** పాలేరు జలాశయం అలుగు ప్రాంతంలో సెల్ఫీలు దిగిన ప్రకృతి ప్రేమికులు పోలీసులు శనివారం చెదర గొట్టారు. ప్రమాదకరంగా అలుగు పారడంతో రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి గత కొన్ని రోజుల క్రిందట సోషల్ మీడియాలో సెల్ఫీలు నిషేధించినట్లు ప్రచారం చేసినప్పటికిని ప్రకృతి ప్రేమికులు కొందరు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ సెల్ఫీలు దిగగా సమాచారం అందుకున్న కూసుమంచి ఎస్సై నాగరాజు తన సిబ్బందిని అక్కడకు పంపించి వారిని సెల్ఫీలు దిగకుండా అక్కడి నుంచి పంపివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరోసారి ఇలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అందరూ సమానమేనని పోలీస్ శాఖ తరపున హెచ్చరించారు.